క్లుప్తంగా

నేడు గోశాలకు భూమిపూజ

లోకేశ్వరం: మండలంలోని కన్కపూర్ గ్రామ సమీపంలోని బ్రహ్మేశ్వరాలయం వద్ద గోశాల నిర్మాణం కోసం గురువారం ఉదయం 9 గంటలకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూమిపూజ చేస్తారని ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, నాయకులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఉత్తమ ప్రిన్సిపాల్‌కు సన్మానం



శకుంతలను సన్మానిస్తున్న నాయకులు

కడెం: సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ కమాండెబుల్ ప్రిన్సిపాల్‌గా అవార్డు అందుకున్న మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శకుంతలను మాజీ ఎంపీటీసీ కర్నె శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు సన్మానించారు. పదోతరగతి, ఇంటర్‌లో వందశాతం ఫలితాలు సాధించేలా కృషి చేసినందుకు ప్రిన్సిపాల్‌కు అవార్డు రావడం గర్వకారణమని పేర్కొన్నారు.

దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ అందించాలి

భైంసాటౌన్: దివ్యాంగులకు పింఛన్‌ను రూ.6 వేలకు పెంచాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా నాయకుడు బురుగుల రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో దివ్యాంగుల పింఛన్‌ను రూ.4 వేల నుంచి రూ.6వేలకు పెంచుతామన్న హామీని అమలు చేయాలని కోరారు. దివ్యాంగులకు సదరం క్యాంప్, ఉచిత బస్‌పాస్, 35 కేజీల బియ్యం, అంత్యోద య కార్డులు పునరుద్ధరించాలని కోరారు. కా ర్యక్రమంలో భోజారెడ్డి, నర్సారెడ్డి, పరమేశ్, అనిల్, భాస్కర్, లక్ష్మీకాంత, తిరుమల, లత, సత్తవ్వ, రాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య



ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

కడెం: ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దూర్‌తండాలో అధ్యాపకులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని ప్రచారం చేశారు. స్కా లర్‌షిప్, ఎంసెట్, నీట్ ప్రవేశపరీక్షలకు ప్ర త్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నా రు. అధ్యాపకులు నరేశ్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ

సారంగపూర్: మండలంలోని ఆయా గ్రా మాల ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. బుధవారం ఎంఈఓ మధుసూదన్ మాట్లాడుతూ ఈసారి పాఠశాలల పునఃప్రారంభానికి ముందే పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వచ్చి పుస్తకాలు తీసుకెళ్లాలని సూచించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సాయన్న, ఆపరేటర్ నరేశ్, సీఆర్పీ రాజరత్నం తదితరులు ఉన్నారు.

ప్రమాదకరంగా మలుపు



లక్ష్మణచాంద: మండలంలోని పీచర నుంచి లక్ష్మణచాందకు వెళ్లే మార్గంలో మలుపు ప్రమాదకరంగా మారింది. పరిసరాల్లో మొక్కలు పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించడం లేదు. పలువురు వాహనదారులు ఎదురెదురుగా ఢీకొంటూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి మలుపు వద్ద మొక్కలు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

బోర్డు ఏర్పాటు చేయరూ..



జిల్లాకేంద్రంలోని పాత కలెక్టరేట్‌లో ఆర్డీవో, నిర్మల్ అర్బన్, రూరల్ తహసీల్దార్ కార్యాలయాలు నిర్వహిస్తుండగా కొత్తగా ఏర్పాటు చేసిన బోర్డు శిథిలమైంది. దీంతో దాని కింది పాత బోర్డు కనిపిస్తోంది. వెంటనే కొత్త బోర్డు ఏర్పాటు చేయాలని సందర్శకులు కోరుతున్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్




ఇదోరకం నిర్లక్ష్యం..

నర్సాపూర్(జి): మండలకేంద్రం నుంచి కుస్లీ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదరకంగా మారింది. తక్కువ ఎత్తులో ఉండటంతో మూగజీవాలు మృతిచెందుతున్నాయి. దీంతో విద్యుత్ అధికారులు ఎక్కువ ఎత్తులో రాతిగద్దె నిర్మించారు.. కానీ ఆ గద్దెపై ట్రాన్స్‌ఫార్మర్ బిగించలేదు. ఇప్పటికైనా ట్రాన్స్‌ఫార్మర్ అమర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ప్రమాదకర బుంగ పూడ్చరూ..

కుంటాల: కుంటాల నుంచి దౌనెల్లి వెళ్లే అంతర్రాష్ట్ర రోడ్డుపై ఏర్పడిన బుంగ ప్రమాదకరంగా మారింది. దౌనెల్లి పల్లె ప్రకృతివనం సమీపంలో రోడ్డుపై మీటరు లోతు వరకు గుంత ఏర్పడటంతో కుంగింది. ప్రమాదాలు జరగకముందే అధికారుల స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.



నల్లబడ్డ తెల్లజొన్న

కుంటాల: అకాల వర్షాలకు మండలంలోని అంబకంటి, దౌనెల్లి, వెంకూర్, ఓలా గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయి. దౌనెల్లిలో చాకటి లక్ష్మణ్ అనే కౌలు రైతు రెండు ఎకరాల్లో తెల్లజొన్న పంట సాగు చేశాడు. వర్షాలకు జొన్న కంకులు నల్లబడి పెట్టుబడులూ వచ్చేలా లేవని రైతు వాపోతున్నాడు. ప్రభుత్వం పరిహారమిచ్చి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

చెరువుకు మరమ్మతులెప్పుడో..!

- రెండేళ్ల కిందట వర్షాలకు గండ్లు పడిన వైనం
- 'హిప్నెల్లి' కట్ట కింద బీళ్లుగా భూములు
- పట్టించుకోని అధికారులు



చెరువు కట్టకంది భూమిలో రాళ్లు, మట్టి కుప్పలు



హిప్నెల్లి చెరువు కట్టకు పడిన గండి (ఫైల్)

తానూరు: రెండేళ్ల కిందట కురిసిన భారీవర్షాలకు తానూరు మండలంలోని హిప్నెల్లి చెరువు కట్టకు గండి పడింది. దీంతో కట్ట కింద వరద ధాటికి వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. చేన్లలో ఇసుక మేటలు, రాళ్లు చేరాయి. పంటలు నష్టపోయిన కర్షకులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందలేదు. చెరువు కట్టకు మరమ్మతులు చేయించలేదు. రెండేళ్లుగా ఇదే దుస్థితి. ఈ కట్టకు మరమ్మతులు చేయిస్తే సుమారు 200 ఎకరాలకు రెండు పంటలకు సాగునీటిని అందిస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కట్టకు మరమ్మతులు చేయించి.. ఆయకట్టు పరిధిలోని భూములకు నీటిని అందించాలని కోరుతున్నారు.

చెరువు ఆయకట్టు పరిధి 200 ఎకరాలు..

మండలంలోని హిప్నెల్లి చెరువు ఆయకట్టు పరిధి 200 ఎకరాలు. ఈ చెరువు ఒక్కసారి నిండితే రెండు పంటలకు సాగునీరు అందిస్తుంది. వేసవిలో పశువులకు తాగునీటికి ఢోకా ఉండదు. చెరువు సమీపంలో భూగర్భజలాలు సైతం పెరుగుతాయి.

ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు..

చెరువు కట్టకు గండి పడి సుమారు రెండేళ్లవుతున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది కూడా మరమ్మతులు చేయించకుంటే తమ భూములు బీళ్లుగా మారే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. ఓ వైపు వర్షాలు కురిస్తే సంతోషపడాలో.. లేకుంటే అదే వర్షాలు తమ పంటలకు నష్టం కలిగిస్తున్నందుకు బాధపడాలో తెలియడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్, ఉన్నతాధికారులకు విన్నవించామని.. నిధుల్లేక మరమ్మతులు చేయించడం లేదని అధికారులు పేర్కొంటున్నారని రైతులు తెలుపుతున్నారు.

మరమ్మతు చేపట్టాలి



రెండేళ్ల కిందట చెరువు కట్టకు గండిపడటంతో వందల ఎకరాల్లో వరద నీరు పంటలు చేతికిరాకుండా పోయాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వేసవిలో పశువులకు చుక్క నీరు దొరకడం లేదు. మరమ్మతు చేయాలని సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా చెరువుకట్టకు మరమ్మతు చేస్తే రైతులకు మేలు జరుగుతుంది.

– అశోక్, హిప్నెల్లి, రైతు

'బోరిగాంలో సమస్య పరిష్కరించాలి'



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేత విలాస్ గాదేవార్

భైంసాటౌన్: ముధోల్ మండలంలోని రాళ్ల బోరిగాంలో బుద్ధవిగ్రహం పునఃప్రతిష్ఠించాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త విలాస్ గాదేవార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు విగ్రహ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు బుధవారం మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యను పదిరోజులైనా పట్టించుకోవడం లేదని.. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. విగ్రహ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు దేవిదాస్ హస్తే, బీఆర్‌ఎస్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకతాయిలు వేధిస్తే ఫిర్యాదు చేయండి



కడెం బస్టాండ్‌లో మాట్లాడుతున్న సీఐ అజయ్

కడెం: ఆకతాయిలు వేధిస్తే భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సీఐ అజయ్ అన్నారు. బుధవారం కడెంలోని బస్టాండ్‌లో నారీశక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, మహిళల భద్రత పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆపద, అత్యవసర వేళ 100కు డయల్ చేసి పోలీసుల సాయం పొందాలని సూచించారు. ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్సై శంకర్

బ్యాంకు వివరాలు, ఓటీపీలు చెప్పొద్దు

భైంసారూరల్: అపరిచితులకు బ్యాంకు వివరాలు, ఓటీపీలు చెప్పవద్దని ఎస్సై శంకర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వాటోలి గ్రామంలో గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాల బారిన పడితే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



బోనాలు, మంగళహారతులతో ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లి గ్రామంలో శ్రీ జగదాంబదేవి, సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఆలయకమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహంతో ఊరేగింపు, ఆలయ ప్రవేశం, మహా గణపతి పూజ, అఖండ దీపస్థాపన, హోమాలు, చండీ పారాయణం, జలాధివాసం తదితర పూజలు చేపట్టారు. ఈసందర్భంగా బంజారా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో నృత్యాలు చేశారు. మంగళహారతులు, బోనాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

భూసమస్యలకు దరఖాస్తు చేసుకోవాలి



దాగాంలో స్వీకరిస్తున్న తహసీల్దార్ లింగంమూర్తి



ముధోల్ : సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ శ్రీలత



బాసర : ఓని గ్రామంలో..

తానూరు: రైతులు భూసమస్యలకు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పరిష్కరిస్తామని తహసీల్దార్ లింగంమూర్తి సూచించారు. బుధవారం మండలంలోని దాగాం, వాడవన గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. దాగాం గ్రామంలో 13, వాడవనలో 17 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. ఎలాంటి భూసమస్యలున్నా.. దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఆర్‌ఐ మోహన్‌సింగ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

బాసర: భూభారతి చట్టంతో రైతుల అన్ని భూసమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ పవన్ చంద్ర పేర్కొన్నారు. బుధవారంమండలంలోని రవీంద్రాపూర్ శివారు ఓని గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామంలో ఎవరూ భూమి విక్రయించినా, కొనుగోలు చేసినా ఏటా రికార్డుల్లో నమోదు చేస్తామన్నారు. ఈనెల 5న గురువారం రత్నాపూర్‌లో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తామని.. ప్రజలు సద్వినియో గం చేసుకోవాలని సూచించారు. ఆర్‌ఐ అభిమన్యు, భూభారతి ఆపరేటర్ ప్రసాద్‌గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్, ధర్మారం గ్రామాల్లో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. వడ్యాల్‌లో 67, ధర్మారంలో 41 దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

తహసీల్దార్ సరిత, ఆర్‌ఐ నరేందర్ రెడ్డి, సిబ్బంది కిరణ్ తదితరులు పాల్గొన్నారు

ముధోల్: మండలంలోని ముద్గల్‌లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీలత రైతుల దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సరస్వతీ, సిబ్బంది ఉన్నారు.

సారంగపూర్: భూసమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీదేవి అన్నారు. మండలంలోని వంజర్, తాండ్ర(జి) గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తాండ్ర(జి) గ్రామంలో 16, వంజర్ గ్రామంలో 42 దరఖాస్తులు స్వీకరించి పరిశీలించారు. ఎంఆర్‌ఐ నర్సయ్య, సిబ్బంది స్వప్నరెడ్డి, రాకేశ్, శ్రీకాంత్ ఉన్నారు.

ఖానాపూర్: భూసమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ సుజాత అన్నారు. మండలంలోని పాతఎల్లాపూర్‌లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజల నుంచి 86 దరఖాస్తులు స్వీకరించారు. ఎక్బాల్‌పూర్‌లో సీనియర్ అసిస్టెంట్ సబిత ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించి 13 దరఖాస్తులను స్వీకరించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆర్‌ఐలు నాగేష్, సత్యనారాయణ, నాయకులు చంద్రయ్య, వీరేశ్, ధర్మపురి, పీటర్, సురేందర్, ఉపాలి, ఏనుగుల రాజేశ్వర్, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మహేశ్ నవమి



ప్రభాత్‌ఫేరిలో పాల్గొన్న రాజస్థానీ సమాజ్ సభ్యులు

భైంసాటౌన్: పట్టణంలో రాజస్థానీ సమాజ్ ఆధ్వర్యంలో బుధవారం మహేశ్ నవమి(మహేశ్వరీ ఉత్పత్తి దివస్) భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక పురాణబజార్‌లోని రాధాకృష్ణ భవన్ నుంచి రాజస్థానీ సమాజ్ మహిళలు, పురుషులు ప్రభాత్‌ఫేరి నిర్వహించారు. ఈశ్వరుడి నామ జపంతో చెరువుకట్ట మహాదేవుని ఆలయం వరకు చేరుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాధాకృష్ణ భవన్‌కు చేరుకోగా అన్నదానం నిర్వహించారు. రాజస్థానీ సమాజ్ పెద్దలు ఓంప్రకాశ్ లడ్డా, సత్యనారాయణ్ వ్యాస్, మున్నా లడ్డా, ప్రదీప్ లడ్డా, గోవింద్ తదితరులున్నారు.

రైతు కుటుంబానికి పరామర్శ

ఖానాపూర్: రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యలు పరిష్కరించలేక రైతులపై పోలీసులతో దాడులు చేయిస్తోందని బీఆర్‌ఎస్ నాయకురాలు, ఉట్నూర్ మాజీ జెడ్పీటీసీ రాథోడ్ చారులత విమర్శించారు. మండలంలోని పాతఎల్లాపూర్‌లో రెవెన్యూ సదస్సులో రైతు వెంకటి పట్ల అమానుషంగా ప్రవర్తించా రన్నారు. బుధవా రం రైతు అల్లెపు వెంకటి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వ ఆదేశాలతో బుధవారం రాత్రి నిర్మల్ ఆర్డీవో రత్నకళ్యాణి బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారని కుటుంబీకులు తె లి పారు. డీపీఆర్వో విష్ణు, తహసీల్దార్ సుజాత తదితరులున్నారు.

అటెన్షన్ ప్లీజ్.. రోడ్డు మరమ్మతు చేయించరూ..



తానూరు: మండలంలోని కుప్టి గ్రామానికి వెళ్లే రోడ్డు గతేడాది భారీ వర్షాలకు కోతకు గురైంది. దీంతో రాకపోకలు సాగించేటప్పుడు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: శివలింగయ్య, పీఆర్ ఏఈ, ఫోన్: 93460 69607

'కాంగ్రెస్ నేతల విమర్శలు సరికాదు'



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఖానాపూర్: ఖానాపూర్ మండలంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారనడం సరికాదని బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, కీర్తి మనోజ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతిభవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనూ అభివృద్ధి కుంటుపడిన విషయం గుర్తు చేసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షాన ఉంటామన్నారు. రా ష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిధుల్లో కేంద్రం వాటా ఉందని గుర్తు చేశారు. సమావేశంలో నాయకులు పిట్టల భూమన్న, కంతి లింబాద్రి, జెట్టి సురేందర్, పవన్, సదాశివ్ తదితరులు ఉన్నారు.

మురుగుకుంటతో రోగాలు



కుభీర్: మండలకేంద్రంలోని కొత్తకాలనీలో ఖాళీస్థలాల్లో మురుగునీరు నిలిచి చెత్త పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బ ంది పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా.. వరదతో పా టు డ్రైయినేజీ నీరంతా ఇక్కడికే చేరుతుంది. దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు పేర్కొంటున్నారు. విషపురుగులు, పాములు సంచరిస్తున్నాయని.. రెండు పాములను చంపినట్లు కాలనీవాసులు అంటున్నారు. పంచాయతీ అధికారులు సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్నారు.